ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18.11.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జల్ సంచయ్, జన్ భాగీదారి అవార్డుల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా ఈరోజు ఢిల్లీలో పలు విభాగాల ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లు అవార్డులు అందుకున్నారు.

2. మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థను సాధించడం, 13 శాతం జీడీపీ వృద్ధి రేటు లక్ష్యంగా 2047 తెలంగాణ రైజింగ్ ఉత్సవాల్లో రోడ్ మ్యాప్ ను విడుదల చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

3. 'పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్ 'లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

4. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఈ ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతో పాటు పలువురు మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు.

**రాష్ట్రపతి**

నీటి లభ్యత, భద్రతను నిర్ధారించడానికి అందరూ కలిసి పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

కోరారు. న్యూఢిల్లీలో 6వ జాతీయ జల అవార్డులు 2024, మొదటి జల్ సంచయ్ జన్ భగీదరి అవార్డులను ప్రదానం చేస్తూ , దేశానికి నీటి సమర్థవంతమైన వినియోగం చాలా అవసరమని రాష్ట్రపతి అన్నారు. నీటిని ఆదా చేయడంలో అవార్డు గ్రహీతలను ఆమె అభినందించారు. మరోవైపు.. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు- 2024లో.. తెలంగాణ జాతీయ స్థాయిలో తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ మొత్తం 5,20,362 పనులు పూర్తిచేసింది. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు , జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ- 1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి.
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. కేటగిరీ-3లో భద్రాద్రి కొత్తగూడెం , మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచాయి. ఈరోజు పలు విభాగాల్లో అవార్డులు అందుకున్న వారిలో మన రాష్ట్రం నుంచి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ డాక్టర్ శ్రీజన , హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై , సీవరేజ్ బోర్డ్ ఎండీ కే.అశోక్ కుమార్ రెడ్డి , ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల, వరంగల్, నిర్మల్, జనగామ, భద్రాద్రి కొత్తగూడెం , మహబూబ్ నగర్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా , జే.శ్రీనివాస్, కుమార్ దీపక్, డాక్టర్ సత్యశారద, అభిలాష అభినవ్, రిజ్వాన్ భాషా షేక్, జితేష్ వీ పాటిల్, బి.విజయేందిర ఉన్నారు.

**NSD/DESK**

**URBAN DEVELOPMENT:**

వచ్చే ఏడాది మార్చి నాటికి హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్టు మంజూరు కావచ్చని

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ చెప్పారు. హైదరాబాద్ లో దక్షిణ , పశ్చిమ రాష్ట్రాల ప్రాంతీయ సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సగం సగం ఖర్చు లు భరించే ప్రాతిపదికగా మెట్రో రెండో దశకు నిధులు సమకూర్చేందుకు సిద్ధం అవుతున్నట్లు చెప్పారు.

**Soundbyte- Manoharlal**

మూసీ నదీపునరుజ్జీవన ప్రాజెక్టుకు కూడా దశలవారిగా చెపట్టేందుకు కేంద్రం మద్దతు ఇస్తుందని చెప్పారు. తొలిదశలో 9 కిలోమీటర్లమేర రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయనున్నట్లు, నది 55 km మేర ప్రతి 5 కిలోమీటర్లకూ ఒక నీటి నాణ్యత నిర్వహించేందుకు టెస్టింగ్ లాబొరేటరీ ఎర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

(Soundbyte- Manoharlal)

ప్రాంతీయ సమావెశానికి తెలుగు రాష్ట్రాలు , మహారాష్ట్ర, గుజరాత్ గోవా రాష్ట్రాలు దామన్ దయ్యూ కెంద్రపాలిత ప్రాంత ప్రతినిధులు పట్ణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**----MSL**

**భట్టి**

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 8, 9 తేదీల్లో నిర్వహించబోయే 2047 తెలంగాణ రైజింగ్ ఉత్సవాల్లో అన్ని రకాల పాలసీలను ప్రకటిస్తామని , ఈ భారీ కార్యక్రమంలో బ్యాంకర్లు భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు ఆయన బేగంపేటలోని ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించిన బ్యాంకర్స్ 47వ త్రైమాసిక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా 13 శాతం జీడీపీ పెరుగుదల టార్గెట్ గా 2047 రోడ్ మ్యాప్ ను విడుదల చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ మహానగరం తో పాటు తెలంగాణ రాష్ట్రం వ్యూహాత్మకంగా , వాతావరణం, భాష, భూమి, తక్కువ ధరలకే నైపుణ్యంతో కూడిన మానవ వనరులు , బలమైన విద్యుత్ సరఫరా వ్యవస్థ వంటి అంశాలను వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించినట్టు తెలిపారు.

పీఎన్

**వాట్సాప్**

'పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్'లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏటా 10 లక్షల మంది తెలంగాణ యువతను 'ఏఐ' నిపుణులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెటా , మీ సేవ సంయుక్త భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్'ను ఈరోజు హైదరాబాద్ లో మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'గవర్నెన్స్' అంటే కేవలం నాలుగు గోడల మధ్య పాలించడం కాదన్నారు. ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేస్తూ... టెక్నాలజీ సాయంతో పౌర సేవలను వారి ముంగిటకే చేరుస్తూ 'గుడ్ గవర్నెన్స్'వైపు అడుగులు వేస్తున్నామన్నారు.

పీఎన్

**PM AP, TN VISIT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటిస్తారు. తొలుత ఆంధ్రప్రదేశ్ పర్యటనలో పుట్టపర్తిలో జరిగే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ పర్యటనలో , ప్రధానమంత్రి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పవిత్ర మందిరం , మహాసమాధి వద్ద ప్రార్థనలు చేస్తారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా , భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జీవితం, బోధనలు, శాశ్వత వారసత్వాన్ని గౌరవించే స్మారక నాణెం , తపాలా బిళ్లలను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. తర్వాత, ప్రధానమంత్రి తమిళనాడులోని కోయంబత్తూరుకు వెళ్లి దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సును ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో , దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు మద్దతుగా 18 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన PM-KISAN 21వ విడత నిధులను నరేంద్ర మోదీ విడుదల చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసే సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తారు.

**NSD**

**GSI**

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) దేశానికి చేసిన 175 సంవత్సరాల సేవను పురస్కరించుకుని, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి . కిషన్ రెడ్డి ఎల్లుండి జైపూర్‌లో అంతర్జాతీయ సెమినార్‌ను ప్రారంభించనున్నారు. రెండు రోజుల సాంకేతిక కార్యక్రమంలో 11 నేపథ్య రంగాలలో 9 ప్లీనరీ ఉపన్యాసాలు , 19 ప్రత్యేక ఉపన్యాసాలు , 300 కి పైగా శాస్త్రీయ , పోస్టర్ ప్రజెంటేషన్లు ఉంటాయి.

NSD

**హిడ్మా**

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా , మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈరోజు భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఆపరేషన్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో సీనియర్ మావోయిస్టు నాయకుడు , కేంద్ర కమిటీ సభ్యుడు మాద్వి హిడ్మా , ఆయన భార్య రాజేతో పాటు పలువురు మావోయిస్టులు ఉన్నారు. ఈరోజు ఉదయం 6 గంటల నుండి భద్రతా సిబ్బంది ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్లు ప్రారంభించారని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ , ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందిన తర్వాత ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఆయన తెలిపారు.

**NSD**

**బండి**

అర్బన్ నక్సల్స్ మాయలో పడి మావోయిస్టులు మోసపోయి ప్రాణాలు కోల్పోవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో కేంద్రమంత్రి విలే కరులతో మాట్లాడుతూ... అర్బన్ నక్సల్స్ చెప్పేదొకటి , చేసేదొకటి అన్నారు.

బైట్ - బండి సంజయ్

పిటిసి, సిరిసిల్ల

**మాదక ద్రవ్యం**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం , మానవ అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి తుల రవి ఆకాశవాణి తో మాట్లాడుతూ...

బైట్ - తుల రవి

పిటిసి, ములుగు

**వాతావరణం**

ఈనెల 23 వరకు ఆంధ్రప్రదేశ్ , కేరళ, మాహే, పుదుచ్చేరి, కారైకల్, తమిళనాడులలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం అంచనా వేసింది. తెలంగాణ , ఛత్తీస్‌గఢ్, తూర్పు రాజస్థాన్, మధ్య మహారాష్ట్ర , మధ్యప్రదేశ్ లలో చలిగాలులు వీచే అవకాశం ఉందని తెలియజేసింది. మరోవైపు.. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈనెల 22వ తేదీన ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

ఎన్ఎస్డీ, పీఎన్